లోపించిన పారిశుద్ధ్యం

- ఇళ్ల ముందర నిలుస్తున్న వర్షపు నీరు
- పెరుగుతున్న దోమల బెడద
- అనారోగ్యం పాలవుతున్న ప్రజలు



బుస్సాపూర్‌లో డ్రైయినేజీ లేక రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



బాల్కొండ మండల కేంద్రంలో ఓ ఇంటి ముందర నిలిచిన వర్షపు నీరు

బాల్కొండ : బాల్కొండ మండల కేంద్రంలోని పలు కాలనీల్లో వర్షపు నీరు ఖాళీ స్థలాల్లో కుంటల మాదిరిగా నిల్వ ఉంటోంది. వారాల తరబడి నిల్వ ఉండటం వల్ల దోమలు పెరుగుతున్నాయి. ఫలితంగా స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గతేడాది డెంగీతో ముగ్గురు మృత్యువాత పడ్డారు. ప్రస్తుతం ఇంటికొకరు మంచాన పడ్డారు. కాళ్ల వాపులు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. వైద్య పరీక్షల్లో మాత్రం ఎలాంటి జబ్బు నిర్ధారణ కావడం లేదని వైద్యాధికారులు అంటున్నారు. చికెన్ గున్యా అంటూ ప్రజలు ప్రయివేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. అధికారులు మాత్రం వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడం లేదు. గ్రామంలో కొన్ని సీసీ డ్రైయినేజీలు కూడా అసంపూర్తిగా ఉండటం వీరి పాలిట శాపమైంది. చివరి వరకు డ్రైయినేజీలు లేకపోవడంతో మురికి నీరు అంతా అక్కడనే చేరి నిల్వ ఉంటుంది. బాల్కొండ పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా మారింది. అధికార యంత్రాంగం స్పందించి ఇళ్ల ముందర నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో సైతం ఇదే పరిస్థితి ఉంది. మెండోరా మండలం బుస్సాపూర్‌లో ఓ సీసీ రోడ్డుపై వర్షాకాలం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు కుంటల మాదిరిగా వర్షపు నీరు నిల్వ ఉంది. కాని ఆ నీటిని తొలిగించటానికి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.

దోమలు ఎక్కువవుతున్నాయి

వర్షపు నీరు ఇళ్ల ముందర కుంటల్లా నిల్వ ఉండటంతో దోమలు ఎక్కువ అవుతున్నాయి. బాల్కొండలో గత నెల రోజుల నుంచి జ్వరాలు తగ్గడం లేదు. ఉన్నత అధికారులు స్పందించి నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలి.

– సింధూల రాజేందర్, బాల్కొండ వాసి

సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాను

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్మూర్ ఎమ్మెల్యే

ఆర్మూర్ : ఆర్మూర్ పట్టణంలోని వంద పడకల ఆస్పత్రిలో సమస్యలను అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిని ఎమ్మెల్యే మంగళవారం తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను స్వయంగా పరిశీలించి వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించడంతో పాటు చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చే వారికి సైతం క్రమశిక్షణ నేర్పించిన పుడే మెరుగైన వైద్యం అందించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్, వైద్యులు ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

సంపన్నులకే సంక్షేమ పథకాలు

పెర్కిట్(ఆర్మూర్): అధికారుల ఉదాసీనత వల్ల విలాసవంతమైన భవనాల్లో నివసించే సంపన్నులకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని పూరిగుడిసెల్లో గడుపుతున్న నిరుపేదలు సంక్షేమానికి నోచుకోవడం లేదని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో మహిళ, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, అలింకో సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు ప్రత్యేక నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కమీషన్ల కోసం పనికిరాని పథకాలను ప్రవేశ పెడుతున్న ప్రభుత్వాలు దివ్యాంగులకు కనీసం వీల్ చైర్ అందజేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూములు, శిఖం భూములు కబ్జాకు గురవుతున్న పట్టించుకోని అధికారులు దివ్యాంగుల సంఘ భవనం కోసం వంద గజాలు కేటాయించలేక పోతున్నారన్నారు. జిల్లా సంక్షేమ శాఖాధికారిణి షేక్ రసూల్‌బీ, తహసీల్దార్ గజానన్, ఎంపీడీవో సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ అక్రమార్కులకు రూ.70 వేల జరిమానా

- రూ.6 లక్షల 82 వేల రికవరీకి ఆదేశం
- మేట్ తొలగింపు, ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్

రుద్రూర్: మండలంలోని పది గ్రామాల్లో ఇటీవల సోషల్ ఆడిట్ బృందం ఉపాధి హామీ సామాజిక తనిఖీలు చేపట్టింది. వీరు అందించిన ఆడిట్ రిపోర్టు మేరకు వివిధ గ్రామాల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు వెల్లడైంది. అవకతవకలకు పాల్పడ్డ బాధ్యులకు రూ.70వేల152 జరిమానాను అధికారులు విధించారు. రూ.6 లక్షల 82 వేల 124 రికవరీకి ఆదేశించారు. రాణంపల్లిలో రూ.3లక్షల 15,749, సులేమాన్‌నగర్‌లో రూ.2 లక్షల 50, 517, అక్బర్‌నగర్‌లో రూ.లక్షా ఆరువేల 407, రాయకూర్‌లో రూ.3,216 బొప్పాపూర్‌లో రూ.2,600, అంబం(ఆర్)లో 2,274, రాయకూర్ క్యాంపులోరూ.1,316 జరిమానా రికవరి చేయనున్నారు. ఒక మేట్ తొలగించడంతో పాటు, ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేశామని ఎంపీడీవో సురేశ్ బాబు తెలిపారు.

పీపీ, ఏఎంసీ వైస్ ఛైర్మన్‌లకు సన్మానం



పీపీ శ్యాంరావును సన్మానిస్తున్న ప్రతినిధులు

బోధన్ : బోధన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది, ఐదవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.శ్యాంరావు ఇటీవల జిల్లా కోర్టు ఇన్‌చార్జి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. సాలూర మండలంలోని హున్స గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీటీసీ చీల శంకర్ ఏఎంసీ వైస్ చైర్మన్‌గా పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణ కేంద్రంలో వీరశైవ లింగాయత్, జంగమ సమాజ్ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో ఇరువురిని ఘనంగా సన్మానించారు. వీరశైవ లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు వీఆర్ దేశాయ్, లింగాయత్, జంగమ సమాజ్‌ల ప్రతినిధులు శివకుమార్ అప్ప, బాబయ్యప్ప, లక్ష్మణ్ పటేల్, నర్సింగప్ప, గంగారాం పటేల్, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ సక్రమంగా చేపట్టాలి



వర్ని(మోస్రా): ఓటర్ల జాబితా సవరణను బూత్ అధికారులు సక్రమంగా చేపట్టాలని మోస్రా తహసీల్దార్ సాయిలు సూచించారు. మంగళవారం తహసీల్ కార్యాలయంలో బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని సూచించారు.

రుద్రూర్‌లో బీఎల్‌వోల సమావేశం

రుద్రూర్: రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల మార్పులు, చేర్పులపై మండల తహసీల్ కార్యాలయంలో మంగళవారం బూత్ లెవల్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశం మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి వెళ్లి కొత్త ఓటర్లను గుర్తించాలన్నారు. తప్పులు లేకుండా ఓటర్ల సవరణ ప్రకియ చేపట్టాలని సూచించారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న ఎస్సై హరిబాబు

నందిపేట్(ఆర్మూర్): పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని మండల తహసీల్దార్ ఆనంద్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై హరిబాబు మాట్లాడుతూ.. ఇతర మతాలను కూడా గౌరవించాలన్నారు. గణేష్ మండపాల వద్ద రాత్రి సమయాలలో కాపలా ఉండాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, విద్యుత్తు శాఖ డీఈఈ అశోక్, అగ్ని మాపక, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేయొద్దు

ఆర్మూర్‌టౌన్: పండుగను పుర ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని అదనపు డీసీపీ బస్వారెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని నటరాజ్ ఫంక్షన్‌హాల్‌లోపోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి కమి టీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనుమతి లేకుండా డీజే ఏర్పాటు చేయద్దన్నారు. వినాయ విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రదేశాలను పరిశీలించారు. ఎస్‌హెచ్‌వో రవికుమార్ పాల్గన్నారు.

కమ్మర్‌పల్లి: గణేష్ నవరాత్రోత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండగలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కమ్మర్‌పల్లి ఇన్‌చార్జి ఎస్సై విక్రమ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఎస్‌ఐ ఇస్మాయిల్, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

బాల్కొండ: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలన్నారు.

క్రీడల నిర్వహణ సన్నాహక సమావేశం



మాట్లాడుతున్న ఎంఈవో ఆంధ్రయ్య

కమ్మర్‌పల్లి: మండల అంతర పాఠశాలల క్రీడోత్సవాలను కమ్మర్‌పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సెప్టెంబర్ 26, 27, 28 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో ఆంధ్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర పాఠశాలల క్రీడోత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ సహకారంతో జెడ్పీహెచ్‌ఎస్‌లో క్రీడలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కన్వీనర్‌గా హెచ్‌ఎం సాయన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పీడీ నాగభూషణం వ్యవహరిస్తారన్నారు. వీడీసీ అధ్యక్షుడు రామస్వామి, ప్రధాన కార్యదర్శి బుచ్చి మల్లయ్య, ఉపాధ్యక్షుడు నిమ్మ రాజేంద్రప్రసాద్, హెచ్‌ఎంలు, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు



బోధన్ టౌన్(బోధన్): బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన అబ్బగోని గంగాధర్ గౌడ్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. నిజామాబాద్ డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, తదితరులున్నారు.

తొలి మెట్టు లక్ష్యాలు వంద శాతం సాధించాలి



బోధన్: విద్యా సామర్థ్యాల పెంపుదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న తొలిమెట్టు విద్యా ప్రణాళిక లక్ష్యాలు వంద శాతం సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని విద్యాశాఖ మండల నోడల్ ఆఫీసర్ నాగయ్య అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో మండల స్థాయి ప్రాథమిక పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులతో తొలిమెట్టు అమలు తీరుపై సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి బోధన ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఎంఈవో నాగ్‌నాథ్, తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు జయప్రదం చేయాలి



కమ్మర్‌పల్లి: బీజేపీ అధిష్టానం సూచన మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మల్కన్నగారి మోహన్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు కట్ట సంజీవ్, నాయకులు బద్దం రమేష్‌రెడ్డి, చింత ప్రవీణ్‌కుమార్, సంత లింగారెడ్డిపాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

రుద్రూర్: మండల కేంద్రంలోని జవహర్‌నగర్ కాలనీ సమీపంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని సురాజ్ శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆయన తహసీల్దార్ వెంకటేశంకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే కొందరు దురుసుగా ప్రవరిస్తూ దౌర్జన్యానికి పాల్పడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కవితకు బెయిల్.. బీఆర్‌ఎస్ సంబురాలు



బోధన్‌లో సంబురాలు చేసుకుంటున్న నేతలు



సాటాపూర్‌లో..



ఆర్మూర్ పట్టణంలో..



బోధన్: సాలూర మండల కేంద్రంలో..

బోధన్‌టౌన్(బోధన్): ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడాన్ని హర్షిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సంబురాలు చేసుకున్నారు. అనంతరం టపాసులు పేల్చి కవితక్క జిందాబాద్ అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, మండల అధ్యక్షుడు సంజీవ్, నాయకులు రజాక్, నక్క లింగారెడ్డి, ఎన్‌ఆర్‌ఐ బాబా, నరేష్, సాగర్, రవిశంకర్ గౌడ్ తదితరులున్నారు.

రెంజల్ (బోధన్): ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు రావడంతో సాటాపూర్, రెంజల్ గ్రామాల్లో మంగళవారం టపాకులు కాల్చిస్వీట్లు పంచారు. నాయకులు ఏకార్ పాషా, బుజ్జి సాయిలు, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంతో ఆర్మూర్ పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, నచ్చు చిన్నా రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





బోధన్ పట్టణంలోని ఇందూర్ ప్రైమరీ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు బుస్సాపూర్‌లో పాఠశాలలో..

కృష్ణాష్టమి వేడుకలు

బోధన్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో పలుచోట్ల మంగళవారం కూడా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, చిన్నారులు.. కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

– సాక్షి నెట్‌వర్క్

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



వర్ని(మోస్రా): షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నే సాబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మోస్రా తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్ మారుతీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నన్నేసాబ్ మాట్లాడుతూ.. రైతు రుణమాఫీకి రూ.31 వేల కోట్ల నిధులు అవసరం ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.18 వేల కోట్లతో రుణమాఫీ ఎలా చేస్తారని ప్రశ్నించారు. రైతు భరోసా జమ చేయాలని డిమాండ్ చేశారు. రుణాలు రీ–షెడ్యూల్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నేతలు సాయిబాబా, రాజయ్య, సాయిలు తదితరులున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	డిమోంటి కాలనీ (తెలుగు) - 11.35, వెడ్డింగ్ డైరీస్ (తెలుగు) - 2.40, భీమవరం పీఎస్ పరిధిలో - 5.20, ఏలియన్ : రోములస్ (తెలుగు)- 7.45 స్త్రీ - 2 (హిందీ) - 10. 30
స్క్రీన్-2 –	ఏలియన్ : రోములస్ (తెలుగు)- 10.15 ఆయ్ (తెలుగు) - 1.00 తంగలాన్ - 4.05 స్త్రీట్-2 (హిందీ) - 07.25 మారుతినగర్ సుబ్రమణ్యం - 10.40
స్క్రీన్-3 –	యజ్ఞ (తెలుగు) - 10.15 కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.05 డిమోంటి కాలనీ -2 (తెలుగు) - 4.20, 10. 30 ఆయ్ - 7.25
స్క్రీన్-4 –	మారుతినగర్ సుబ్రమణ్యం - 12.55 7.00 రేవ్ (తెలుగు) - 4.05 తంగలాన్ (తెలుగు) - 10.05

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాఏషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	ఆయ్ (తెలుగు) - 10.20, 4.20, 10.30 తంగలాన్ (తెలుగు) 1.20, 7.20
స్క్రీన్-2	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.25, 10.20, స్త్రీట్-2 (హిందీ) - 1.30, కమిటీ కుర్రోళ్లు (తెలుగు)-4.30 మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 7.30
స్క్రీన్-3	స్త్రీట్-2 (హిందీ) - 10.20, 10.20, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.20, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 4.20, డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) 7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్) నిజామాబాద్

స్క్రీన్-1	స్త్రీట్-2 (హిందీ) -10.00, 4.30, 10.50, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.15, 7.45
స్క్రీన్-2	ఏలియన్ రోములస్ (తెలుగు) - 10.15, ఆయ్ - 1.00, తంగలాన్ - 4.05, స్త్రీట్ -2 (హిందీ) - 7.25, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం - 10.40
స్క్రీన్-3	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.20, 4.40, 10.30, స్త్రీట్-2 (హిందీ) - 1.25, ఏలియన్ రోములస్ (ఇంగ్లీష్) - 7.45
స్క్రీన్ -4	వెడింగ్ డైరీస్ (తెలుగు)-10.55, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.35, 7.40, రేవు (తెలుగు)-4.45, ఇంద్ర (తెలుగు) - 10.50
దేవి	తంగలాన్ (తెలుగు)
నటరాజ్	కమిటీ కుర్రోళ్లు (తెలుగు)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,600	వెండి (కిలో)	90,500
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్

క్లుప్తంగా

చీడపీడల నివారణ చేపట్టాలి

వర్ని(మోస్రా): వరుసగా వర్షాలు కురుస్తున్నందున పంటలకు చీడపీడలు ఆశించే ప్రమాదం ఉన్నందువల్ల సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి రవీందర్ వెల్లడించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆన్‌లైన్‌లో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. పంటల్లో వచ్చే చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏవో దస్తగిరి, రైతులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు, బాలికలపై హత్యాచార ఘటనలను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి 17 సార్లు పొడిచి చంపడం దారుణమని దుయ్యబట్టారు. అలాగే మహారాష్ట్రలో 4 ఏళ్ల చిన్నారిపై అత్యాచారం చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల అధ్యక్షుడు లత, రాజమణి, శిరీష, దేవమ్మ, లలిత, సంగీత పాల్గొన్నారు.

రికార్డుల తనిఖీ

భీమ్‌గల్: మండలంలోని జాగిర్యాల గ్రామాన్ని ఎంపీడీవో సంతోష్ కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. వనమహోత్సవం, పారిశుద్ధ్యంపై సమీక్ష నిర్వహించారు. ప్రజలు రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు.

సంతమల్లన్నను దర్శించుకున్న ఎస్సై



వేల్పూర్: అంక్సాపూర్‌లో సంతమల్లన్న స్వామిని నూతనంగా వచ్చిన ఎస్సై నాగ్‌నాథ్ మంగళవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను సంతమల్లన్న దీక్ష పాటిస్తున్న స్వాములు శాలువాతో సన్మానించారు.

నృత్య కాళీయ అవార్డు



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని పరమేశ్వర నృత్య కళా నిలయం గురువు గంట శిరీషకు నృత్య కాళీయ అవార్డు లభించింది. ప్రముఖ పుణ్య క్షేత్రం తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానం మహతి ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు, అంతర్జాతీయ స్థాయి పురస్కారోత్సవం కార్యక్రమంలో పరమేశ్వర నృత్య కళా నిలయం కళాకారిణిలు బేతు మనస్విని, వూట్నూర్ శివాని, సున్నం అభిజ్ఞ, జొన్నల నమ్రత, రెండ్ల సుదీక్ష, యామ భువనేశ్వరీ, కోరె మధుశ్రీ, కోట రిషిత, అడిచర్ల లరణ్య, పొన్నవోయిన చైత్ర, జంగం రిషిప్రియ పాల్గొని తమ నృత్య ప్రతిభను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనకు గాను నిర్వాహకులు కళా నిలయం గురువు గంట శిరీషను నృత్య కాళీయ అవార్డుతో సత్కరించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవిందపేట్, చేపూర్, సుర్బిర్యాల్, మగ్గిడి గ్రామాల్లో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పథకాలకు పార్టీలకు సంబంధం లేదని అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ధి పొందే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ యాల్ల రాజ్ కుమార్, సొసైటీ చైర్మన్ మహిపాల్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల వితరణ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అంకాపూర్ గ్రామానికి చెందిన క్రీడాభిమాని గడ్డం అనంత్ రెడ్డి మంగళవారం 50 జతల క్రీడా దుస్తులను వితరణ చేశారు. హెచ్‌ఎం కవిత, పీఆర్టీయూ నాయకులు ఇట్టం గోపాల్, ఉపాధ్యాయులు వినోద్, జనార్ధన్, వినోద్, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.